ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.21.08.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్‌సభ, రాజ్యసభ ఈరోజు నిరవధికంగా వాయిదా పడ్డాయి.
2. పంచాయతీ రాజ్ శాఖ రేపటి నుండి పనుల జాతర 2025ను ప్రారంభిస్తుంది.
3. BRS పార్టీ ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఏ అభ్యర్థికి మద్దతిస్తుందో ప్రజలకు తెలపాలని BC సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.
4. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్ రావు, మాజీమంత్రి హరీష్ రావు దాఖలు చేసిన రెండు రిట్ పిటిషన్ల విచారణను తెలంగాణ హైకోర్టు రేపటికి వాయిదా వేసింది.

------------------------

**PAR- SINE DIE**

లోక్‌సభ, రాజ్యసభ ఈరోజు నిరవధికంగా వాయిదా పడ్డాయి. గత నెల 21న ప్రారంభమైన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈ రోజుతో ముగిశాయి. లోక్‌సభలో, మధ్యాహ్నం 12 గంటలకు మొదటి వాయిదా తర్వాత సభ సమావేశమైనప్పుడు, స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ... ఈ సమావేశంలో 14 ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టారని, వీటిలో 12 బిల్లులను సభ ఆమోదించిందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ పై రెండు రోజుల ప్రత్యేక చర్చ జరిగిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు సమగ్రమైన సమాధానాన్ని ఇచ్చారని అన్నారు. భారత అంతరిక్ష కేంద్రం సాధించిన విజయాలపై సభలో ప్రత్యేక చర్చ జరిగిందని స్పీకర్ తెలియజేశారు. ఈ సమావేశాల్లో మొత్తం 419 ప్రశ్నలు అజెండాలో చేర్చమని, అయితే సభలో నిరంతరం అంతరాయాలు ఏర్పడటంతో, 55 ప్రశ్నలను మాత్రమే మౌఖిక సమాధానానికి తీసుకోగలిగామని అన్నారు. ఈ సమావేశాల్లో సభ కేవలం 37 గంటలు

మాత్రమే పని చేసిందని, వివిధ అంశాలపై ప్రతిపక్ష సభ్యులు చేసిన అంతరాయాల కారణంగా విలువైన సభ సమయం కోల్పోవడంపై స్పీకర్ ఓం బిర్లా అసంతృప్తి వ్యక్తం చేశారు.

**--------- BYTE OM BIRLA -------**

**NSD**

----------------------

**JATHARA**

పంచాయతీ రాజ్ శాఖ రేపటి నుండి పనుల జాతర 2025ను ప్రారంభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2 వేల 198 కోట్ల రూపాయల వ్యయంతో లక్షకు పైగా అభివృద్ధి పనులు చేపట్టనుంది. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు.

**------- బైట్ సీతక్క -------**

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల మరుగుదొడ్లు, పశువులు, మేకలు, కోళ్ల షెడ్లు, వ్యవసాయ చెరువులు, ఓపెన్ బావులు, నర్సరీలు, తోటలు, నీటి కుంటలు, చేపల చెరువులు, సిసి రోడ్లు, చెక్ డ్యామ్‌ల నిర్మాణంతో సహా గ్రామీణ పనులను చేపడతారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు.

**SDP**

---------------------

**నిర్మల్ జిల్లా**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా అబివృద్ధి పనుల జాతర నిర్వహిస్తున్నట్టు - జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి చెప్పారు. ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ.. రేపు ప్రతి గ్రామంలో ప్రజా ప్రతినిధుల చేత పనుల ప్రారంభోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

**------ బైట్ గ్రామీణ అభివృద్ధి అధికారి -------**

**పీటీసీ - నిర్మల్**

---------------------

**మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్**

BRS పార్టీ ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఏ అభ్యర్థికి మద్దతిస్తుందో ప్రజలకు తెలపాలని BC సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేసారు. తెలంగాణ బిడ్డ గా న్యాయశాస్త్ర కోవిదుడిగా, రాజ్యాంగ నిపుణుడిగా, సుప్రీం కోర్టు జడ్జిగా బాధ్యతు నిర్వహించిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభలో అధ్యక్ష స్థానంలో కూర్చుంటే రాజ్యాంగం పరిరక్షించబడుతుందని అన్నారు. బీజేపీ కూటమి వెంట వెళ్తారా...లేదా తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి కావాలని ఇండియా కూటమి వెంట వస్తారా అనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

---------- **బైట్ పొన్నం ప్రబాకర్** --------

యూరియా ఎవరు ఇస్తే వారికి ఓటు వేస్తామని BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు కే తారక రామ రావు చెప్పడాన్ని మంత్రి తప్పు పట్టారు.

**PN**

---------------------

**కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**

ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన-PMKSY కింద రాష్ట్రంలో అన్ని జిల్లాలకు ప్రాజెక్టులు మంజూరు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ MP లు ఈ రోజు న్యూ ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు విజ్ఞప్తి చేసారు. ప్రతి పంటకు నీటి వసతి అమలు చేయడం, నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమాలను

బలోపేతం చేయడమే PMKSY ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యం. ఈ ప్రాజెక్టులను సకాలంలో మంజూరు చేసి రాష్ట్రానికి ప్రయోజనాలకు చేకూర్చాలని కేంద్ర మంత్రి ని ఎంపీలు కోరారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి, సురేష్ షెట్కర్, రఘురామిరెడ్డి ఉన్నారు.

**PN**

--------------------

**GURUKUL**

విద్యార్థులకు సీజనల్ వ్యాధులు సోకకుండా రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. బీసీ గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో తాజా పరిస్థితులపై మంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యార్థులకు విధిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో క్రిమీ కీటకాలు చేరకుండా గడ్డీ, చెత్తా చెదారం తొలగించాలని అన్నారు.

**PN**

--------------------

## కొండా సురేఖ

ప్రణాళిక బద్ధంగా వరంగల్ జిల్లాలోని అన్ని దేవాలయాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని మంత్రి అన్నారు. జిల్లాలోతూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో 5 కోట్ల 87 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనుకు మంత్రి ఈ రోజు శంకుస్థాపన చేశారు.

**పీటీసీ**

----------------------------

**ఎస్ వి ఎస్ ఎస్ ప్రభాకర్**

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం పాలసీ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలకు మద్యం మత్తే ప్రధాన కారణం అనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదని ఆయన పేర్కొన్నారు. మద్యం అమ్మకాలను పరిమితంగా ప్రజల జీవన భద్రతను కాపాడే విధంగా నియంత్రించాలన్నారు. మద్యం నియంత్రణ కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే పెద్ద ఉద్యమం ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**PN**

-------------------------

**HC**

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని బీఆర్ఎస్ అదినేత చంద్రశేఖర్ రావు, మాజీమంత్రి హరీష్ రావు దాఖలు చేసిన రెండు రిట్ పిటిషన్ల విచారణను తెలంగాణ హైకోర్టు రేపటికి వాయిదా వేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటారా, లేక అసెంబ్లీలో నివేదికను ప్రవేశపెట్టి చర్చ జరిగిన తర్వాత చర్యలు తీసుకుంటారా అని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అయితే తమ నిర్ణయానికి గడువు కావాలని ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ కోరగా హై కోర్టు ధర్మాసనం విచారణను రేపటికి వాయిదా వేసింది.

**MIDDAY**

------------------------

**వయో వృద్ధుల దినోత్సవం**

వయో వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చర్యలు చేపట్టాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా వయోవృద్ధుల సంక్షేమ అధికారి లక్ష్మి రాజం చెప్పారు. జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ.... వయో

వృద్ధులను, వారి సంతానం కానీ,  చట్టబద్ధ వారసులు కానీ, నిర్లక్ష్యం చేసినట్లయితే చట్ట ప్రకారం వారికి చర్యలు తీసుకునే అవకాశం కల్పించిందన్నారు.

**---------- బైట్ సంక్షేమ అధికారి  లక్ష్మీ రాజం  ----------**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

------------------

**WEATHER**

రానున్న 24 గంటల్లో ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రేపు మంచిర్యాల్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది.  గత 24 గంటల్లో మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లోని కొన్ని చోట్ల వర్షాలు కురిశాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

**PN**

------------------------

**GODAVARI**

ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాల కారణంగా గోదావరి నది ఉప్పొంగుతోంది. భద్రాచలం సమీపంలో నది పొంగిపొర్లుతుండడంతో అధికారులు నిన్న రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. భద్రాచలం వద్ద నీటి మట్టం ఈ ఉదయం 50.8 అడుగులకు పెరిగింది.

**PTC/BKGM**

---------------------------



**KISHAN:** Union Coal and Mines Minister Kishan Reddy today said the Centre's move to introduce the 130th Constitutional Amendment in the Lok Sabha is a step to uphold moral values in politics, ensuring that Prime Ministers, Union Ministers, Chief Ministers and State Ministers arrested and jailed for 30 days will automatically lose office. Addressing a press meet in New Delhi, The Minister said the reform has been widely welcomed by intellectuals, media and the public, and is aimed at protecting the spirit of the Constitution. He criticised Congress party for opposing the measure, terming their stance "unfortunate" and recalling past instances when leaders resigned on moral grounds pending inquiries. On the fertiliser issue, Reddy assured that there is no shortage of urea in Telangana with nearly 50,000 metric tonnes in transit from various sources. He urged the State government to ensure proper distribution and prevent hoarding. MIDDAY 12

**BHATTI:** Deputy Chief Minister and Finance Minister Bhatti Vikramarka urged the GST Council to ensure that state revenues are not adversely affected by the proposed GST rate rationalisation. Speaking at the Group of Ministers meeting on GST slabs and tax rates in Delhi yesterday, Bhatti Vikramarka recalled that States were promised a 14 per cent annual growth rate at the time of GST's rollout, with compensation provided for five years to bridge the gap. However, he noted that State revenue growth remains at just 8–9 per cent, far below the target. He cautioned that unchecked rate changes could push States into negative revenue growth, affecting welfare schemes and infrastructure projects. He also said funds are not being distributed in proportion to their share, an official statement said.PN

**GURUKUL:** BC Welfare Minister Ponnam Prabhakar held a teleconference with senior officials today to assess the conditions in BC Gurukul schools and hostels across the State. The meeting was attended by officials, including BC Welfare Department Principal Secretary Sridhar, Commissioner Bala Mayadevi, Gurukul Secretary Saidulu. The Minister instructed all principals and wardens to remain vigilant about the health and wellbeing of students. He directed staff to conduct mandatory health checks, cleaning of drinking water tanks, maintain hygienic

kitchens and provide quality food to students, according to an official statement. PN 9



**WEATHER:** Thunderstorm accompanied by lightning is likely to occur at isolated places in Adilabad, KomaramBheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Peddapalli, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri, Kamareddy districts of Telangana during the next 24 hours, Meteorological Centre said in its daily weather report today that the same situation is likely to prevail in Mancherial, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Mahabubabad, Warangal, Hanamkonda districts of the State tomorow. Rain occurred at few places over Telangana during last 24 hours, the report added.PN9

**JATHARA:** The Panchayat Raj Department will launch Panula Jathara 2025 from tomorrow, taking up over one lakh development works across State at a total cost of over 2,198 crore rupees. The programme will cover a wide range of rural works, including construction of Anganwadi and Gram Panchayat buildings, school toilets, cattle, goat and poultry sheds, farm ponds, open wells, nurseries, plantations, water harvesting ponds, fish ponds, CC roads and check dams. Ministers, MPs and MLAs have been invited to participate in this initiative. SDP7

**SURRENDER:** Two senior members of CPI (Maoist) have surrendered before the Rachakonda Commissioner of Police Sudheer Babu in Hyderabad today. Senior State Committee Member K Sunitha alias Badri and Area Committee Member Telangana State Committee Ch Harish alias Ramana, were in the movement for the past 40 years. Speaking to media, the Commissioner of Police said the surrender of senior Maoist leaders to join into the mainstream of life is an indication of successful strategies by the Telangana police. Sunitha was attracted to the radical student's union while studying intermediate in Rajahmundry in Andhra Pradesh. She worked as central organiser of CPI (ML) PW.Harish alias Ramana was attracted to the Maoists ideology in 2006 while studying in BC Welfare Hostel at Eturnagaram in Telangana. He worked in different groups in the party and participated in exchanges of fire at different places. The Commissioner of police further appealed to underground Maoists to return to the mainstream of life. He urged Telangana Maoists to come back to their villages and contribute to the development of Telangana. ---MSL15

ALL INDIA RADIO : HYDERABAD
REGIONAL NEWS BULLETIN 21st AUG, 2025

**GODAVARI:**The Godavari river is in full spate following heavy rainfall in the upstream regions. Officials issued a second danger warning on Wednesday as the river continued to swell near Bhadrachalam. The water level at Bhadrachalam stood at 48 feet yesterday night, and this morning it had risen to 50.8 feet, according to reports. The floodwater has reached the Kalyanakatta, submerging electric poles and the steps at the bathing ghat. To prevent water from entering the town, officials have shut the sluice gates at Karakatta. Meanwhile, an inflow of 9.88 lakh cusecs was recorded at Dhavaleswaram in Andhra Pradesh with an equal amount being released downstream. The first danger warning remains in effect at the project, where the water level has reached 11.9 feet. PTC/BKGM 10

**HC:** Telangana High Court today adjourned to tomorrow the hearing of two writ petitions filed by Bharat Rashtra Samithi (BRS) supremo and former Chief Minister K. Chandrashekar Rao and his former Cabinet colleague Harish Rao seeking to quash the report of Justice PC Ghose commission. While the counsels for the two petitioners wanted the High Court to restrain State government from initiating action against their clients based on the Commission's report, the government counsel wanted to dismiss the petitions since it was yet to be tabled in the Assembly and be discussed by the legislators. MIDDAY8

**PAR- SINE DIE:** The Lok Sabha and the Rajya Sabha have been adjourned sine die today. With this, Monsoon Session of Parliament which began on 21st of last month, concluded. In Lok Sabha, when the House assembled after first adjournment at 12 Noon, Lok Sabha Speaker Om Birla said, during the session, 14 government bills were introduced and a total of 12 bills were passed. He said, a two day special discussion was also held on Operation Sindoor, which concluded with reply of Prime Minister Narendra Modi. The Speaker informed that a special discussion was also initiated on achievements of India's space program in the House. He said, a total of 419 starred questions were included in agenda for this session, but due to continuous pre-planned disruptions, only 55 questions could be taken for oral reply. Birla expressed displeasure over loss of time due to disruptions caused by opposition MPs over various issues saying that the House barely managed to work only for 37 hours in this session. NSD13**(Byte Om Birla)**



**BIKES:** To strengthen traffic management in the city, Hyderabad Police Commissioner CV Anand today launched 50 traffic patrolling bikes and 100 traffic

marshals. Speaking on the occasion, Anand, who is also Chairman of Hyderabad City Security Council (HCSC), stated that the HCSC has undertaken key measures to strengthen traffic management in the city. As part of this, the city police have launched 50 new traffic patrolling bikes and 100 traffic marshals. These bikes and marshals will help to regulate traffic and ensure vehicles move easily and quickly," he said. PN 7

**HEADLINES**

1. Lok Sabha and the Rajya Sabha adjourned sine die today.
2. Telangana High Court adjourns to tomorrow hearing of two writ petitions filed by Bharat Rashtra Samithi supremo Chandrashekar Rao and his former Cabinet colleague Harish Rao seeking to quash report of Justice PC Ghose commission.
3. State Panchayat Raj Department to launch Panula Jathara from tomorrow. Over one lakh development works across State at a total cost of over 2,198 crore rupees to be taken up.
4. Union Coal and Mines Minister Kishan Reddy say Centre’s move to introduce 130th Constitutional Amendment in the Lok Sabha is a step to uphold moral values in politics.

**ORDER**

PAR SINE DIE – HC – JATARA – BHATTI – GURUKUL -

**BREAK**

SURRENDER – KISHAN - BIKE – GODAVARI – WEATHER – OTHER ITEMS IF ANY....